నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

17 వ వసంతంలోకి







మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

సోమవారం 1 జూలై 2024 పేజీలు 8


## కాటేస్తున్న కాలుష్యం

- పరిశ్రమ వ్యర్థాలతో భూగర్భ జలాలు కలుషితం
- విచ్చలవిడిగా రసాయన వ్యర్థ జలాలు విడుదల
- కాలుష్యంపై పోరాటానికి సిద్ధమైన కాజీపల్లి గ్రామం
- విషంగా మారుతున్న భూగర్భ జలాలు
- పనికి రాకుండా పోతున్న వ్యవసాయ క్షేత్రాలు
- పిసిబి అధికారులు తనిఖీలు చేసిన ఆగని వైనం
- కాలుష్యంతోనే పోరాటం చేస్తున్న పారిశ్రామిక ప్రజలు



వివరాలు 8లో

## పద్మ అవార్డులకు ధరఖాస్తు స్వీకరణ

- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రకటించబడే పద్మ అవార్డుల కోసం రాష్ట్ర ప్రభుత్వం యొక్క సిఫార్సులు, 2025 నామినేషన్లకు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

2025 గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రకటించే పద్మ అవార్డులకు నామినేషన్లను ఆహ్వానిస్తూ భారత ప్రభుత్వం హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ మార్గదర్శకాలను విడుదల చేసిందని తెలిపారు. ఆర్ట్, సోషల్ ప్రజా వ్యవహారాల. సైన్స్ - ఇంజనీరింగ్. వాణిజ్యం - పరిశ్రమ, వైద్యం. సాహిత్యం - విద్య, సివిల్ సర్వీస్, క్రీడలు ఇతర కేటగిరీల లో సేవలందించిన వారు ( www.padmaawards.gov.in) అనే వెబ్ సైట్ లో 31.07.2024 లోపు ఆసక్తి ఉన్న సంగారెడ్డి జిల్లాకు చెందిన వారు ద్వారా సంబంధిత హెచ్ఓడి లకు నామినేషన్లను సమర్పించాలాన్నారు.

## నేటి నుంచి అమల్లోకి
# కొత్తచట్టాలు

- కొత్త చట్టాలతో బాధితులకు సత్వర న్యాయం జరుగుతుంది.
- కేసుల దర్యాప్తులో వేగవంతం చేయాలి.
- కొత్త చట్టాలు నూతన శకాన్ని ప్రారంభించ నున్నాయి.
- విచారణ పద్ధతుల్లో మార్పు వస్తుంది.
- ప్రజలకు సత్వర సేవలు అందించే అవకాశం ఉంటుంది.

పోలీస్ కమిషనర్ అనురాధ



వివరాలు 4లో

## కుటుంబ సమేతంగా శ్రీవారిని దర్శించుకున్న మంత్రి



హుస్నాబాద్, మేజర్ న్యూస్ : రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదివారం శ్రీ తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇటీవల నూతనంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఏడుకొండల వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో తెలుగు రాష్ట్రాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలు విభజన హామీలపై కేంద్రంపై ఒత్తిడి తేవడానికి కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మా కరీంనగర్ జిల్లా కొండగట్టుకు వచ్చి ఆంజనేయ స్వామిని దర్శనం చేసుకున్నారని వారికి ప్రభుత్వం తరఫున అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. తిరుమలలో తెలంగాణ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని దేవాదాయ శాఖను కోరుతున్నామన్నారు. రెండు రాష్ట్రాల విభజన హామీలు అమలవడం, వర్షాలు, పాడిపంటలతో పాటు, ప్రజలు ఆరోగ్యంగా,సుఖసంతోషాలతో, ఇబ్బందులు లేకుండా ఉండాలని ఆ వేంకటేశ్వర స్వామిని ప్రార్థిస్తున్నానని తెలియజేశారు.

## ఉచిత షుగర్ పరీక్ష వైద్య శిబిరాన్ని
# సద్వినియోగం చేసుకోవాలి

### లయన్స్ క్లబ్ ప్రోగ్రాం చైర్మన్ డాక్టర్ కె. అనంతరెడ్డి



అందోల్ మేజర్ న్యూస్ : జూలై 1 డాక్టర్స్ డే సందర్భంగా పర్మినెంట్ గా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత షుగర్ పరీక్ష వైద్య శిబిరం ప్రారంభిస్తున్నట్లు లయన్స్ క్లబ్ ప్రోగ్రాం చైర్మన్ డాక్టర్ కె. అనంతరెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. జూలై 1 డాక్టర్స్ డే సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. స్థానిక డి.ఎన్.రెడ్డి ఆసుపత్రి ఆవరణలో ఉచిత షుగర్ పరీక్షలు చేస్తారని ఆయన తెలిపారు. ప్రతి శనివారం ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు ఉచిత షుగర్ పరీక్షలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

### డాక్టర్లకు సన్మానం

జూలై 1న డాక్టర్స్ డే సందర్భంగా జోగిపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ డాక్టర్లకు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ప్రోగ్రాం చైర్మన్ డాక్టర్ జగదీశ్వర్, అధ్యక్షులు అల్లె శ్రీకాంత్ లు తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో డాక్టర్లను సన్మానం చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ సభ్యులు విధిగా హాజరుకావాలని ఆయన కోరారు.

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో రైతులకు తప్పని తిప్పలు....

మద్దూర్/దూల్మిట్ట,మేజర్ న్యూస్ దూల్మిట్ట మండలంలోని బైరాన్ పల్లి గ్రామములో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత రెండు నెలల క్రితం కురిసిన వర్షాలకు విద్యుత్ స్తంభం విరిగి వ్యవసాయ పొలంలో పడిపోయింది. ఈ విషయంపై గజ్జల కుమార్ అనే రైతు విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వగా నెల రోజుల క్రితం అటుగా వెళ్లే విద్యుత్ సరఫరాను విద్యుత్ అధికారులు నిలిపివేయడం జరిగింది. ఈ సందర్భంగా రైతు గజ్జల కుమార్ మాట్లాడుతూ విద్యుత్ కనెక్షన్ తీసివేయడమే తప్ప మరమ్మత్తులు చేపట్టడం అధికారులు మరిచిపోయారని రైతు వాపోయాడు. వ్యవసాయ పొలంలో పనులు చేసుకోవాలంటే విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో గత రెండు నెలలుగా పొలంలో విద్యుత్ వైర్లు కిందపడి పొలంలో పనులు చేసుకోలేకపోతున్నాం అని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు విద్యుత్ అధికారులకు ఫోన్ చేసిన నిర్లక్ష్య సమాధానంతో చేతులు దులుపుకుంటున్నారని అన్నారు. ఈ ప్రమాదకర ఈ విషయంపై అధికారులు స్పందించడం లేదనీ ఆవేదన వ్యక్తం చేశారు. నాటు వేసే సమయంలో వ్యవసాయ పొలంలో విద్యుత్ 11 కెవి వైర్లు నేలపై పడి ఉండడంతో పొలం దున్నుకోలేక పోతున్నామన్నారు. అటుగా రైతులు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తాను నాటు వేసుకోలేని పరిస్థితిలో ఉందని అన్నారు. ఇప్పటికైనా ఉన్నత విద్యుత్ అధికారులు స్పందించి వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని రాధిక రైతు గజ్జల కుమార్ అధికారులను కోరాడు.

# సంక్షేమం మాటున బ్రాహ్మణులను దోచుకున్న కమలాకర్ శర్మను శిక్షించాలి

## ధన్వంతరి బాధితుల ఫోరం కన్వీనర్ గిరి ప్రసాద్ శర్మ కళ్ళే డిమాండ్





హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : అమాయకులైన బ్రాహ్మణులకు అధిక వడ్డీ ఆశ చూపి సుమారు రూ.1000 కోట్లు సేకరించి తప్పించుకు తిరుగుతున్న ధన్వంతరి ఫౌండేషన్ చైర్మన్ కమలాకర్ శర్మను కఠినంగా శిక్షించాలని ధన్వంతరి బాధితుల ఫోరం నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో బాధితులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కన్వీనర్లు గిరిప్రసాద్ శర్మ కళ్ళే, వెంకటరమణ శర్మలు మాట్లాడారు. ఈ కేసును సిసిఎస్ నుండి సిఐడి కి బదిలీ చేసి సిట్ ఏర్పాటు తో బాధితులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కుంభకోణం గత ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన అగ్రిగోల్డ్ కన్నా పెద్దదని వెల్లడించారు. బ్రాహ్మణుల సంక్షేమం మాటున దాదాపు 500 మంది బాధితుల నుండి సుమారు రూ. 1000 కోట్లు సేకరించి కమలాకర్ శర్మ తప్పించుకు తిరుగుతున్నాడని అన్నారు. బాధితుల డిపాజిట్లకు 15 నుంచి 20% వడ్డీ చెల్లిస్తానని ఆశ చూపి ఈ మోసానికి తెరలేపాడని చెప్పారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాలు, విదేశాలలోని ఎన్నారైల నుంచి శాతం డిపాజిట్లు సేకరించారని అన్నారు. ఐఏఎస్ ఐపీఎస్ , మాజీ డిజిపి లు, ప్రిన్సిపల్ సెక్రెటరీ వంటి వ్యక్తులను ఫౌండేషన్ డైరెక్టర్లుగా చూపుతూ బ్రాహ్మణులను నమ్మించాడని అన్నారు. అలా నమ్మిన బ్రాహ్మణుల నుంచి సుమారు రూ 3 నుంచి 15 కోట్ల వరకు సేకరించారని తెలిపారు. ఈ నిధులను దాదాపు 50 బోగస్ కంపెనీలలోకి తరలించి, వివిధ వ్యాపారాలు చేస్తూ డిపాజిటర్లకు ఇచ్చిన హామీ మేరకు చెల్లింపులు నిలిపివేశాడని అన్నారు. దాదాపు 2004 నుంచి ఈ మోసానికి తెరలేపినట్లు చెప్పారు. గతంలో బాధితులు నిలదీసినప్పుడు ఒక్కొక్కరి పేరిట లేని వెంచర్లను సృష్టించి ప్లాట్లను బాండ్ పేపర్ల పై రాసి ఇచ్చినట్లు చెప్పారు. రిటైర్డ్ అయిన ఉద్యోగులు, వృద్ధులు తమ భవిష్యత్తు భరోసా కోసం ధన్వంతరి ఫౌండేషన్ లో డిపాజిట్లు చేసినట్లు చెప్పారు. కానీ వీరందరినీ మోసం చేసిన కమలాకర్ శర్మ నేడు తన పేరిట ఉన్న ఆస్తులను అమ్ముకొని విదేశాలకు పారిపోయేందుకు సిద్ధపడినట్లు వారు అనుమానం వ్యక్తం చేశారు. కనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి ప్రత్యేక సిట్ ను ఏర్పాటు చేసి దర్యాప్తు జరిపించాలని కోరారు. త్వరలో తాము ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును కలిసి బాధితుల తరఫున వినతి పత్రం అందజేస్తామని తెలిపారు. ఈ విషయంలో ప్రభుత్వం చొరవ తీసుకొని బ్రాహ్మణుల పక్షాన నిలబడి న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో డాక్టర్ ఎం మోహన్ రావు, రవికుమార్ శర్మ ,ఆత్రేయ శర్మ ,మోహన్ రావు, ఇందిరా ,రాజరాజేశ్వరి, బాధితులు, తదితరులు పాల్గొన్నారు.

# చెయ్యి చెయ్యి కలుపుదాం -చెత్తా రహిత కాలనీలుగా మారుద్దాం : కార్పొరేటర్ ధర్పల్లి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :కాలనీలో పరిశుభ్రత పాటించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిహెచ్ఎంసి కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి కోరారు. డివిజన్ పరిధిలోని మసీద్ గల్లీలో సానిటేషన్ సిబ్బంది, మన్సూన్ సిబ్బంది, వాటర్ వర్క్స్ మ్యానువల్ క్లీనింగ్ సిబ్బందితో కలిసి పరిశుద్ధంపై ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమాన్ని ఆదివారం ఉదయం 6గంటల నుంచి 11 గంటల వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్పల్లి మాట్లాడుతూ కాలనీలో చెత్త ఎక్కడ పడితే అక్కడ వేయకుండా జిహెచ్ఎంసి రిక్షాకు, ఆటోకు తడి పొడి చెత్తను వేరుచేసి ఇవ్వాలన్నారు. చెత్తను రోడ్డుమీద వేయడం వల్ల కాలనీ వాసులకు ఇబ్బంది అని, పరిశుభ్రత లేకపోవడంతో అనారోగ్యాలకు గురవుతారని ఆయన అన్నారు. డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి చెత్త వేయకుండా కృషి చేయనున్నట్లు తెలిపారు. దానికి కాలనీ సంక్షేమ సంఘాలు కాలనీ సభ్యులు సహకరించాలన్నారు .చేయి చేయి కలిపితేనే పరిశుభ్రత సాధ్యపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ %ణవ% వెంకటేశం , సూపెర్వైసోర్లు. సంజీవ్, యాదగిరి, సత్యనారాయణ, రాజు, ఉపేందర్,కాంగ్రెస్ పార్టీ లింగోజిగూడ డివిజన్ అధ్యక్షుడు పలుసం శ్రీధర్ గౌడ్, జైపాల్ రెడ్డి, భాను గోపి,రబ్బాని , షఫ, జీవన రెడ్డి, రాము గౌడ్,ప్రవీణ్ రెడ్డి, కరుణ్, రోహిత్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# టి20 వరల్డ్ కప్ ఇండియా గెలుపుతో మల్కాజిగిరిలో సంబరాలు

**- జై భారత్ జై జై భారత్ అంటూ నినాదాలతో హోరెత్తిన మల్కాజ్‌గిరి - బైక్ ర్యాలీతో సందడి చేసిన మల్కాజ్‌గిరి యూత్**





మల్కాజిగిరి మేజర్ న్యూస్: ఉత్కంఠ భరితంగా సాగిన టి20 వరల్డ్ కప్ లో సౌతాఫ్రికా పై భారత్ సాధించిన విజయం పట్ల యావత్ దేశ ప్రజలు ఆనంద ఉత్సాహాల్లో మునిగితేలారు. అందులో భాగంగా శనివారం ఆట ముగిసిన తర్వాత ఇండియా విజయోత్సవంతో మల్కాజిగిరి యూత్ సందడి చేసింది. మల్కాజిగిరి చౌరస్తాలో యువత బాణాసంచా కాల్చి జై భారత్ జై జై భారత్ అంటూ నినాదాలతో హోరెత్తించారు. వరల్డ్ కప్ గెలవడంతో సంతోషాన్ని తట్టుకోలేని యూత్ మల్కాజిగిరి ప్రాంతాల్లో మల్కాజిగిరి చౌరస్తా నుండి వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ విజయం భారత జట్టు సమిష్టి విషయాన్ని కొనియాడారు. 17 ఏళ్ల తర్వాత టి20 ప్రపంచ కప్ గెలవడం భారతదేశానికి గర్వించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో విశాల్ యాదవ్, సునీల్ యాదవ్, బాలరాజ్ ,నరసింహ, సాయి యాదవ్, పరశురాం, బాలకృష్ణ, కుమార్, చిన్న, బంటి, వినయ్, నిఖిల్, తదితరులు పాల్గొన్నారు.



కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు కూకట్ పల్లి డివిజన్ లోని దేవి నగర్ లో కీ.శే. శ్రీ మాధవరం రాజయ్య పటేల్ 85 వ జయంతి సందర్భంగా కాంస్య విగ్రహ ఆవిష్కరణ చేశారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, కూకట్ పల్లి గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఐ కేర్ హాస్పిటల్, అగర్వాల్ ఐ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత కంటి చికిత్స శిబిరం



ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఆల్వాల్ సర్కిల్,134 ఆల్వాల్ డివిజన్ రి ట్రీట్ కాలనీ వద్ద ఆదివారం ఉచిత కంటి చికిత్స శిభిరం శ్రీనివాస రెడ్డి ఐ కేర్ హాస్పిటల్, అగర్వాల్ ఐ హాస్పిటల్ వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉచితంగా పరీక్షలు నిర్వహించి, శస్త్ర చికిత్సలు సర్జరీ లు అవసరమైన వారికి 50% రాయి తితోతో నిర్వహించబడతాయని తెలియజేశారు. కార్యక్రమం లో సందీప్ రెడ్డి ముజ్జు, ప్రణీత తదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబా ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి : ఎమ్మెల్యే కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శ్రీ సాయిబాబా ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కూకట్పల్లి నియోజకవర్గం శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మూసాపేట్ డివిజన్, అవంతి నగర్ సాయి బాబా టెంపుల్ నందు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్, కూకట్ పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, సి. హెచ్.సత్యనారాయణ, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# బిగ్ బాస్ హౌస్‌లో ఉన్న సాయి కేతన్ రావుకి జానాధారణ

**- ఓర్వలేక ఎల్విష్ యాదవ్ ఆరోపణలు**



హైదరాబాద్, మేజర్ న్యూస్ :బిగ్ బాస్ అంటేనే కీచులాటలు, ఆ కీచులాటలే లేకపోతే బిగ్ బాస్ లో మజానే ఉండదు. ఇప్పుడు బిగ్ బాస్ ఓటీటీ త్రీ హిందీలో వస్తుంది. స్టార్ట్ అయి పట్టుమని వారం కాలేదు. అప్పుడే గేమ్ రసపట్టులోకి మారింది. సాయి కేతన్ రావు తన ఆట తీరుతో అటు హౌస్‌లోనూ, ఇటు జనాల్లోనూ ఆదరణ పొందుతున్నారు. ఇది చూసి ఓర్వలేక హౌస్ బయట సాయి కేతన్ రావుకు వ్యతిరేకంగా విమర్శలు చేస్తున్నారు.బిగ్ బాస్ ఓటీటీ 2 విన్నర్ ఎల్విష్ యాదవ్ తన మిత్రుడు లువ్కేష్ కటారియాకు మద్దతుగా నిలిచారు. సాయి కేతన్ రావుకి వ్యతిరేకంగా బెదిరింపులకు దిగారు. ఈ ఎల్విస్ డ్రగ్స్ కేసులో అరెస్టు అయ్యారు. ఇప్పుడు బెయిల్ పై బయట ఉన్నారు. హౌస్‌లో సాయి కేతన్ రావుకి, లువ్కేష్ కటారియాతో వివాదాలు కారణంగా రావుని లక్ష్యంగా చేసుకున్నారు. ఇటీవల ఎల్విష్ యాదవ్ తన వ్లాగ్‌లో కటారియాకు మద్దతు తెలిపారు. రావు మోసపూరిత ఆట ఆడుతున్నాడని ఆరోపించారు. ఎల్విష్ యాదవ్ ఈ వ్యాఖ్యలను చాలామంది ఖండించారు. దీనిపై సాయి కేతన్ రావు మద్దతుదారులు ర్యాలీ చేశారు. సాయి కేతన్ రావు ఆటను ప్రశంసించారు. ఎల్విష్ యాదవ్ ప్రవర్తన సరైనది కాదన్నారు. ఈ వివాదం నడుమ హౌస్‌లో డైనమిక్స్ ఎలా ప్రభావితం అవుతాయో? ఒత్తిళ్ల మధ్య సాయి కేతన్ రావు తన చిత్తశుద్ధిని కొనసాగిస్తారా? అని ఆసక్తిగా చూస్తున్నారు.

# ఓనస్ ఆస్పత్రిలో సరికొత్త విభాగం ప్రారంభం

### ప్రారంభించిన తెలంగాణ ప్రణాళికా మండలి వైస్ ఛైర్మన్ చిన్నారెడ్డి





హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: నగరంలోని చంపాపేట ప్రాంత వాసులకు అత్యున్నత స్థాయి గుండె వైద్య చికిత్సలు అందించేందుకు ఓనస్ రోబోటిక్, కార్డియాక్ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిలో కొత్తగా అత్యాధునిక కార్డియాలజీ విభాగాన్ని ఆదివారం ప్రారంభించారు. తెలంగాణ ప్రణాళికా మండలి వైస్ ఛైర్మన్ చిన్నారెడ్డి చేతుల మీదుగా ఈ విభాగం ప్రారంభమైంది. కార్యక్రమంలో తెలంగాణ పర్యాటకాభివృద్ధి సంస్థ ఎండీ ఎన్.ప్రకాష్ రెడ్డి ఐపీఎస్, యాకుత్పురా ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మెరాజ్, మలక్పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆస్పత్రి వ్యవస్థాపకుడు, ఎండీ లో బాలరాజు నాయుడు మాట్లాడుతూ, ఈ విభాగం లో అత్యాధునిక సాంకేతికత అందుబాటులో ఉంది. అత్యంత నైపుణ్యం కలిగిన కార్డియాలజిస్టులు, నర్సులు, టెక్నీషియన్ల బృందం తో ఇక్కడ అత్యుత్తమ స్థాయి చికిత్సలను రోగులకు అందిస్తారు. ఇక్కడ అత్యాధునిక క్యాథ్ ల్యాబ్, ఇమేజింగ్ పరికరాలు, ప్రత్యేకమైన కార్డియాక్ సర్జరీ సూట్లు తదితరాలు ఉన్నాయి. రోజువారీ పరీక్షలతో పాటు నాన్ ఇన్వేజివ్ చికిత్సలు, సంక్లిష్టమైన గుండె శస్త్ర చికిత్సలు, ఇంటర్వెన్షనల్ ప్రొసీజర్లు అన్నీ ఇక్కడ అందుబాటులో ఉంటాయి. ఇప్పటివరకు ఈ ఆస్పత్రిలో 6,500కు పైగా శస్త్రచికిత్సలు చేసి, 1.35 లక్షల మంది రోగులకు చికిత్సలు అందించామని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో కార్డియాలజీ విభాగాధిపతి, సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్టు డాక్టర్ లక్కిరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, మా అత్యాధునిక సాంకేతికత, అనుభవం కలిగిన బృందంతో.. రోగులకు అత్యంత అనుకూలమైన వాతావరణంలో వారికి గుండె రక్తనాళాలకు సంబంధించిన సమస్యలనూ పరిష్కరించగలమని

.మేము రోగ నివారణ, చికిత్సల దగ్గ నుంచి అత్యంత సమస్యాత్మకమైన గుండెసమస్యల కేసుల వరకు అన్నింటికీ చికిత్సలు చేయగలమని తెలిపారు. ఆస్పత్రిలో ఎలక్ట్రో ఫిజియాలజీ సేవలు, కార్డియాక్ రీహాబిలిటేషన్, 24/7 ఎమర్జెన్సీ చికిత్సలు సైతం అందుబాటులో ఉన్నాయి. 2018లో 30 పడకల ఆస్పత్రిగా ప్రారంభమై, 2019లో దేశంలోనే తొలిసారిగా ఓనస్ హాస్పిటల్ ఆన్ వీల్స్ ప్రారంభించారు. 2020లో 30 పడకల నుంచి 50 పడకలకు విస్తరించి, ఆరోగ్యశ్రీ, ఈహెచ్ఎస్ సేవలనూ అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు.

## గచ్చిబౌలిలో ఎంజా ఫర్నిచర్ గ్రాండ్ లాంచ్

### – అనుముల తిరుపతి రెడ్డి





డిప్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్; ఈ ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి సోదరుడు అనుముల తిరుపతి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై హైదరాబాద్లోని గచ్చిబౌలిలో ఎంజా ఫర్నీచర్ను ప్రారంభించారు. ఎంజా ఫర్నీచర్ను శ్రీమతి అనూషా ఠాకూర్ స్థాపించారు. , ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచ స్థాయి ఫర్నిచర్ లైన్తో లగ్జరీ తక్కువ ధరలు బెస్ట్ క్వాలిటీ తెలిపారు అందుబాటులో ఉంటుంది అని పేర్కొన్నారు. నాలుగు అంతస్తుల్లో విస్తరించి ఉన్న అద్భుతమైన 12000 చదరపు అడుగుల షోరూమ్లో ఎంజా ఫర్నిచర్ అసమానమైన షాపింగ్ అనుభవాన్ని అందిస్తుంది తెలిపారు.ఈ గ్రాండ్ ఓపెనింగ్ సందర్భంగా 100 మంది వినియోగదారులకు ఉచితంగా ఫర్నిచర్ ను డెలివరీ చేసి ఆనందాన్ని పంచుకున్నారు.

## వి అస్థెటిక్స్ క్లినిక్స్ను ప్రారంభించిన ఎమ్మెల్యే కేపీ. వివేకానంద



జీడిమెట్ల మేజర్ న్యూస్ : 132 జీడిమెట్ల డివిజన్ పేట్ బషీరాబాద్ లో నూతనంగా ఏర్పాటు చేసిన వి అస్థిటిక్స్ క్లినిక్ ను ఎమ్మెల్యే కేపీ. వివేకానంద ముఖ్యఅతిథిగా విచ్చేసి డాక్టర్ రామస్వామితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద మాట్లాడుతూ నిరుపేదలకు నాణ్యమైన వైద్య సేవలను అందిస్తూ ఈ హాస్పిటల్ దినదినాభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కిషన్ రావు, బిఆర్ఎస్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యువత అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, రుద్ర అశోక్, పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు అనిల్, పెద్ది మల్లేశం, కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, విజయ హరీష్, ఇందిరా రెడ్డి, బిఆర్ఎస్ కుత్బుల్లాపూర్ సోషల్ మీడియా ఇంచార్జ కె. గౌతమ్, కె. విజయ్ కుమార్, డాక్టర్ విమల్, డాక్టర్ నిషిత సిద్ది రెడ్డి, కే. విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారంతోపాటు మౌలిక వసతుల కల్పనకు కృషి : మేయర్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : సమస్యల పరిష్కారంతోపాటు మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం 12వ డివిజన్ ఇందిరమ్మ కాలనీ ఫేస్ 3 కాలనీ వాసులు, నాయకులు మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డిలను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న పలు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా మేయర్ సానుకూలంగా స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి ఎల్లవుడూ కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కాలనీ ఫేస్ 3, ఫేస్ 2 నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## తన దృష్టికి వచ్చే ప్రతి సమస్యకు పరిష్కారం : కోలన్ శ్రీనివాస్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రజలు తన దృష్టికి వచ్చే ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ఎల్లవేళలా కృషి చేస్తానని, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారంతోపాటు మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని కోలన్ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం 12 డివిజన్ బాలాజీ హిల్స్ కు చెందిన కాలనీవాసులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డిని కలిసి తమ కాలనీలో ఉన్న సమస్యల గురించి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి స్పందిస్తూ తమ కాలనీలో ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని తెలియజేయడం జరిగింది. అధికారులతో మాట్లాడి ఎటువంటి సమస్యనైనా తక్షణమే పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కాలనీవాసులు శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీలోని పెద్దలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సింధూ రావ్ బొటిక్ను ప్రారంభించిన ఎమ్మెల్యే కేపీ. వివేకానంద



కొంపల్లి మేజర్ న్యూస్ : కొంపల్లి మున్సిపాలిటీ పరిధి జయభేరి పార్క్ అయాతి కాలేజ్ సమీపంలో సింధు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన సింధూర మ్యాచింగ్ సెంటర్ అండ్ బొటిక్ ను ఆదివారం ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ముఖ్యఅతిథిగా విచ్చేసి కుత్బుల్లాపూర్ మండల మాజీ ఎంపీపీ సన్న కవితా శ్రీశైలం యాదవ్ తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, జిహెచ్ఎంసి డివిజన్ల అధ్యక్షులు రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో టీడీపీ జెండా వందనాలు

### తెలంగాణలో టీడీపీకి పూర్వ వైభవం రానుందన్న నాయకులు

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: తెలంగాణ లో టీడీపీ కి పూర్వ వైభవం రానుందని తెలంగాణ రాష్ట్ర టీడీపీ నాయకులు బట్టి నరసింహులు పేర్కొన్నాడు. తెలంగాణ లో వివిధ ప్రాంతాల్లో టీడీపీ జెండా ఆవిష్కరిస్తూ జెండవందనం టీఎన్టీటీయుసి రాష్ట్ర నాయకులతో కలిసి కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆదివారం షాద్ నగర్ పరిధిలోగల బూర్గుల గ్రామం లో టీడీపీ జెండవందనం నిర్వహించినట్టు టీఎన్టీటీయుసి రాష్ట్రఉపాధ్యక్షులు ఏబీఆర్ మోహన్ రావు పేర్కొన్నారు. తెలంగాణ లో టీడీపీ అధికారకం లోకి తేవడమే లక్ష్యం గా పనిచేస్తామన్నారు. కార్యక్రమం లో టీడీపీ నాయకులు అశోక్, చారి, టీఎన్టీటీయుసి రాష్ట్ర నాయకులు రత్నాకర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గుండె పోటుతో కానిస్టేబుల్ మృతి

- యాదగిరి హెడ్ కానిస్టేబుల్ అకస్మాత్తుగా మృతి.
- సంతాపం వ్యక్తం చేసిన పోలీస్ కమిషనర్ అనురాద
- అధికార లానీచనాలతో అంత్యక్రియలు.

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : గుండె పోటుతో కానిస్టేబుల్ మృతి చెందిన సంఘటన జిల్లా కేంద్రంలోని త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో నెలకొంది అదికారులు తెలిపిన వివరాల ప్రకారం హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న
కుచన్ పల్లి యాదగిరి, వయస్సు 52, సంవత్సరాలు,1993 బ్యాచ్, శనివారం రోజున రాత్రి 11:30 గంటలకు గుండె నొప్పి (హార్ట్ ఎటాక్ రాగా) వెంటనే త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, ఎస్ఐ భాస్కర్, పోలీస్ సిబ్బంది కలసి హుటా హుటినా సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు డాక్టర్ పరిశీలించి హార్ట్ ఎటాక్ తో చనిపోవడం జరిగిందని నిర్ధారించారని పోలిస్ అధికారులు తెలిపారు.. మృతుడు యాదగిరికి భార్య, కొడుకు, కూతురు ఉన్నట్లు తెలిపారు .పోలీస్ కమిషనర్ అనురాధ కుటుంబ సభ్యులతో ఫోన్లో మాట్లాడి అకస్మాత్తుగా చనిపోయినందుకు సంతాపం వ్యక్తం చేసి పరామర్శించారు. డిపార్ట్మెంట్ తరఫున రావలసిన అన్ని బెనిఫిట్స్ త్వరలోనే కుటుంబ సభ్యులకు అందజేస్తామని తెలిపారు. పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం అధికార లాంచనాలతో అంత్యక్రియలు నిర్వహించడం జరిగింది. ఆర్మ్డ్ పోలీసులు గాలిలోనికి మూడు రౌండ్ల కాల్పులు జరిపి అధికారికంగా నివాళులర్పించారు. ఏఆర్ అడిషనల్ డీసీపీ రామచంద్రరావు, సిద్దిపేట ఏసీపీ మధు, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ పూర్ణచందర్, త్రీ టౌన్ ఎస్ఐ విజయ్ భాస్కర్, ఆర్ఎస్ఐ సాయి చరణ్, పోలీస్ సంఘం ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ అధికారులు సిబ్బంది, మరియు పోలీస్ అధికారులు సిబ్బంది యాదగిరి స్వస్థలం పొన్నాల గ్రామం, ఇంటికి వెళ్లి మృతదేహంపై పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు, అంత్యక్రియల గురించి ప్రభుత్వం తరఫున 20 వేల రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. అంత్యక్రియలలో త్రీటౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది బ్యాచ్ మెంట్ పోలీసులు, హెడ్ కానిస్టేబుళ్లు, చిన్ననాటి మిత్రులు, పోలీస్ సిబ్బంది పొన్నాల గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.







# నేటి నుంచి అమల్లోకి కొత్తచట్టాలు

- కొత్త చట్టాలతో బాధితులకు సత్వర న్యాయం జరుగుతుంది.
- కేసుల దర్యాప్తులో వేగవంతం చేయాలి.
- నూతన చట్టాలపై పోలీస్ అధికారులకు అవగాహన కల్పించడం జరిగింది.
- కొత్త చట్టాలు నూతన శకాన్ని ప్రారంభించ నున్నాయి.
- విచారణ పద్దతుల్లో మార్పు వస్తుంది.
- ప్రజలకు సత్వర సేవలు అందించే అవకాశం ఉంటుంది.

## పోలీస్ కమిషనర్ అనురాధ



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : భారత ప్రభుత్వ అమలు చేసిన నూతన నేరన్యాయ చట్టాలు-2023 నేటి నుంచి అమలులోకి రానున్నట్లు పోలిస్ కమిషనర్ అనురాధ పేర్కొన్నారు. ఈ చట్టాల ద్వారా కేసుల దర్యాప్తులో వేగం, బాధితులకు సత్వర న్యాయం లభిస్తాయని ఆదివారం రోజున పత్రికా ప్రకటన లో తెలిపారు. నూతన చట్టాలపై పోలీస్ అధికారులకు సిబ్బందికి నెల రోజులపాటు నూతన చట్టాలపై పూర్తి అవగాహన గురించి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఇన్స్పెక్టర్లు కమలాకర్, శ్రీధర్, ముత్యం రాజు, జానకిరామ్ రెడ్డి, ఎస్ఐలు నరేందర్ రెడ్డి, అపూర్వరెడ్డి, చంద్రమోహన్, మధుకర్ రెడ్డి, పోలీస్ సిబ్బందికి అధికారులకు నూతన చట్టాల గురించి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. నూతన చట్టాల నిర్వహణతోపాటు, విచారణలో పాటించవలసిన నూతన విధానాలపై పోలిసు అధికారులు, సిబ్బందికి అవగాహన కల్పించారు. అమల్లోకి రానున్న కొత్త చట్టాలు మనదేశ అంతర్గత భద్రతలో నూతన శకాన్ని ప్రారంభించనున్నాయని పేర్కొన్నారు. ఈ నూతన చట్టాల ద్వారా కేసుల దర్యాప్తు విధానాలు, విచారణ పద్ధతులలో మార్పు వస్తుందని, ప్రజలకి మరింత సమర్థవంతంగా సత్వర సేవలు అందించే అవకాశం ఉంటుందని తెలిపారు.
భారత్ స్వతంత్రదేశంగా మారిన తర్వాత కూడా వలస పాలన నాటి న్యాయచట్టాల ప్రకారమే నేరన్యాయ వ్యవస్థ, శాంతి భద్రతల పరిరక్షణ వ్యవస్థ నిర్వహించడం జరుగుతోందని పేర్కొన్నారు ఇన్నేళ్లలో భారత న్యాయ్యవస్థ ఎన్నో సవాళ్లను ఎదుర్కొందని, అవసరాన్ని బట్టి ప్రజాభద్రత కోసం ఎన్నో చట్టాల రూపకల్పన జరిగిందని పేర్కొన్నారు. ఇప్పుడు అమలులోకి రానున్న నూతన చట్టాలు భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినియం మనదేశ శాంతిభద్రతల పరిరక్షణలో ఒక మైలురాయి అని తెలిపారు. పోలీస్ అధికారులు సిబ్బంది నూతన చట్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

# ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డిని సన్మానించిన సీపీఐ నాయకులు



చేర్యాల మేజర్ న్యూస్ : భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రమాణస్వీకారం చేసిన తర్వాత తొలిసారి చేర్యాల పట్టణానికి రావడంతో ఆదివారం రోజున మండల కేంద్రంలోని కొమ్మూరి నివాసంలో సీపీఐ నాయకులు పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు. చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కోసం గత కొన్ని సంవత్సరాలుగా అనేక పోరాటాలు నిర్వహించామని గత బీఆర్ఎస్ ప్రభుత్వం రెవెన్యూ డివిజన్ అంశాన్ని నీరుగార్చి చేర్యాల ప్రాంత ప్రజలకు తీరని మోసం చేసిందని, కాంగ్రెస్ హయాంలోనైనా చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు కృషి చేస్తానని ఎంపీ చెప్పినట్లు పేర్కొన్నారు. ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డికి సీపీఐ నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, మండల నాయకులు కత్తుల భాస్కర్ రెడ్డి, ఎగుర్ల ఎల్లయ్య, నంగి కనకయ్య, తదితరులు ఉన్నారు.

# ఎంపీపీ రవీందర్ గౌడ్ సన్మానించిన బొల్లారం మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండల ఎం.పీ.పీ రవీందర్ గౌడ్ పదవీకాలం ముగియనున్న నేపథ్యంలో అభినందన సభలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, బొల్లారం మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఐదు సంవత్సరాల పదవీకాలం ముగియనున్న సందర్భంగా ఎం.పీ.పీ రవీందర్ గౌడ్ తో పాటు జిన్నారం జడ్పిటిసి, జడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్ కి పుష్పగుచ్చం అందజేసి ఘనంగా సన్మానించారు.మండల అభివృద్ధిలో కీలక సేవలను అందించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ అభినందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పి.లక్ష్మారెడ్డి, ఎంపీటీసీలు, జన్నారం మండలం జర్నలిస్టులు,తదితరులు పాల్గొన్నారు.

# రక్త దానం చేసి మానవత్వాన్ని చాటిన బెజ్జంకి కానిస్టేబుల్ యాదగిరి



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : సిద్దిపేట పట్టణానికి చెందిన వ్యక్తి ఆదివారం రోజున జిల్లా కేంద్రంలోని ప్రవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా అత్యవసరంగా ఆపరేషన్ సమయంలో బి పాజిటివ్ బ్లడ్ అవసరము ఉన్నదని పోలీస్ మిత్రులు ద్వారా సమాచారం తెలుసుకున్న బెజ్జంకి కానిస్టేబుల్ యాదగిరి, వెంటనే స్పందించి సిద్దిపేట మిత్ర బ్లడ్ బ్యాంకు వెళ్లి బ్లడ్ డొనేట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా చికిత్స పొందుతున్న బాధితురాలు కుటుంబ సభ్యులు మాట్లాడుతూ అత్యవసర సమయంలో బ్లడ్ డొనేట్ చేసిన కానిస్టేబుల్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంవత్సరంలో 30 జూన్ 2024 వరకు అత్యవసర పరిస్థితుల్లో పొందుతున్న వ్యక్తులకు, పోలీస్ అధికారులు సిబ్బంది కలసి 102 మంది రక్తదానం చేయడం జరిగిందని అధికారుల ద్వారా తెలిసింది.

# సరస్వతి శిశు మందిర్ పాఠశాల నూతన భవనాన్ని ప్రారంభించిన కేంద్ర హోం సహాయ శాఖ మంత్రి బండి సంజయ్



హుస్నాబాద్, మేజర్ న్యూస్ : హుస్నాబాద్ పట్టణంలోని సరస్వతి శిశు మందిర్ పాఠశాల నూతన భవనాన్ని కేంద్ర హోం సహాయ శాఖ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆదివారం ప్రారంభించారు. అంతకుముందు పాఠశాల విద్యార్థులు బ్యాండ్ మేళాలతో ఘన స్వాగతం పలికారు. పాఠశాలలోని అన్ని గదులను తిరిగి పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ శిశు మందిర్ లో తాను చిన్నప్పుడు పాడుకునే ఓ గీతాన్ని ఆలపించారు. ఈ భూమి బిడ్డలందరం. హిందువులం అందరం. కష్టసుఖాల్లో కలిసి మెలిసి ఉంటుంటే బతుకు సుఖమయ్యేనురా. బంగారు కలలన్నీ పండేనురా. అంటూ ఆలపించిన గీతం అందరినీ ఆకట్టుకుంది. మదర్సా, మిషనరీ స్కూల్స్ భవనాలు నిర్మించాలంటే రోజుల్లోనే పూర్తి చేస్తారని వీటికి పెద్ద ఎత్తున నిధులిస్తున్నారని భారీగా జీతాలిచ్చేందుకు ముందుకొస్తున్నారన్నారు. దేశ సంస్కృతి, దేశభక్తి పెంపొందిస్తున్న శిశు మందిర్ భవనాల నిర్మాణాలు పూర్తి కావాలంటే సంవత్సరాలు పడుతుందని,మతం ముద్రవేసి నిధులివ్వడం లేదన్నారు. ఇతర పాఠశాలల్లో భరత నాట్యం బంద్ అయ్యిందని కూచిపూడి అడ్రస్ కోల్పోయిందని, బ్రేక్,షేక్ డ్యాన్సులకే పరిమితమవుతున్నారన్నారు. మన దేశ సంస్కృతి సాంప్రదాయాలను కొనసాగిస్తూ దేశభక్తిని పెంపొందిస్తున్న శిశు మందిర్లను పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. నేను శిశు మందిర్ పాఠశాల విద్యార్థినని గర్వంగా చెబుతున్నానని ఈరోజు ఈ స్థాయిలో ఉన్నానంటే శిశు మందిర్ వల్లే అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు చేయగలిగానంటే, పోలీసు లాఠీల దెబ్బలను భరించానంటే, జైలుకు పోయానంటే శిశు మందిరే కారణమని ఇలాంటి పాఠశాలలను ప్రోత్సహించాల్సిన అవసరం సమాజంలో మనందరిపైనా ఉందన్నారు. కార్పొరేట్ విద్యా సంస్థల వల్ల చిన్న చిన్న పాఠశాలలన్నీ మాయమైపోతున్నయని కార్పొరేట్ శక్తుల సొమ్ముతోనే ప్రభుత్వాలు నడిచే పరిస్థితి వచ్చిందని పెద్ద ఎత్తున ఫీజులు వసూలు చేస్తున్నా పట్టించుకోరన్నారు. శిశు మందిర్ లేకుండా విద్యా వ్యవస్థ పూర్తిగా నీరుగారే పరిస్థితి అని శిశు మందిర్ లో చదివిన అనేక మంది ఐఏఎస్, ఐపీఎస్ సహా ఉన్నత ఉద్యోగాల్లో కొనసాగుతున్నారని జాతీయ నాయకులు కూడా అయ్యారన్నారు. శిశు మందిర్ లో మమ్మీడాడీ, అంకుల్, ఆంటీ కల్చర్ ఉండదని అమ్మ,నాన్న సంస్కృతి ఉంటుందని ఇంతటి గొప్ప ఆశయంతో కొనసాగుతున్న సరస్వతి శిశు మందిర్ పాఠశాలలను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాపీఠం దక్షిణ క్షేత్ర ప్రాంత కార్యదర్శి లింగం సుధాకర్ రెడ్డి, పెద్దపెల్లి అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్, శ్రీధర్, హుస్నాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత, వైస్ చైర్మన్ అయిలేని అనిత, కౌన్సిలర్లు దొడ్డి శ్రీనివాస్, భవన నిర్మాణ అధ్యక్షులు కొత్తపెల్లి అశోక్, ఏసిపి వాసాల సతీష్, బిజెపి నాయకులు, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

# అనధికార రేషనైలేజేషన్ ను ఆపాలి

**-మాటలు ప్రకటనలకే పరిమితమైన సీఎం మాటలు**
**-ఖాళీలన్నీ బదిలీల్లో చూపించాలి : టిపిటీఎఫ్ డిమాండ్**



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; రాష్ట్ర ప్రభుత్వం అనధికారిక రేషనైలేజేషన్ ను ఆపాలని టిపిటీఎఫ్ మెదక్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సంగయ్య, వెంకట్ రామ్ రెడ్డి లు డిమాండ్ చేశారు. ఆదివారం మెదక్ లోని టిపిటిఎఫ్ జిల్లా కార్యాలయంలో వారు విలేకర్లతో మాట్లాడారు. ఏ ఒక్క ప్రభుత్వ పాఠశాల మూతబడనీయమని, మూసేసిన వాటిని కూడా తెరిపిస్తామని ముఖ్యమంత్రి చేసిన ప్రకటనకు భిన్నంగా రాష్ట్ర విద్యా శాఖాధికారులు వ్యవరిస్తున్నారని విమర్శించారు. ప్రస్తుతం జరుగుతున్న ఎస్జీటీ బదిలీల్లో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందనే కారణంతో చాలా పాఠశాలల్లో ఖాళీలు చూపించడం లేదని, దీనికంటే ముందు జరిపిన పదోన్నతుల్లో కూడా విద్యార్థులు సంఖ్య తక్కువగా ఉందనే నెపంతో పోస్టులను నింపలేదన్నారు. ఈ విధంగా ప్రభుత్వం దొంగచాటుగా రేషనలైజేషన్ ప్రక్రియ కు పాల్పడుతుందని ఆరోపించారు. సీఎం మాటలు ఆర్భాటాపు ప్రచారానికి, ప్రకటనల వరకే పరిమితం తప్ప ఆచరణలో అమలు కావడం లేదని అర్థమవుతుందని ఆరోపించారు. గతంలో ప్రత్యేక నిబంధనలు రూపొందించి ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి, కనీసం సమాచారం ఇచ్చి రేషనలైజేషన్ చేసేవారని వారు గుర్తుచేశారు. మిగిలిన పోస్టులను డిఈఓ పరిధిలో ఉంచి గుట్టు చప్పుడు కాకుండా రద్దు చేసేవారన్నారు. ప్రస్తుతం బదిలీల్లో ఆయా ఖాళీలు చూపించకుండా కనిపించకుండా రేషనలైజేషన్ చేస్తున్నారని ఆరోపించారు. టీచర్ పోస్టుల అనధికారిక క్రమబద్ధీకరణను టీపీటీఎఫ్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. అన్ని ఖాళీలను చూపించి బదిలీల అనంతరం మిగిలిన వాటిని ప్రత్యక్ష నియామకాల ద్వారా భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు. బదిలీల వెబ్ ఆప్షన్ ప్రక్రియను మరొక్క రోజు పొడిగించాలని డిమాండ్ చేశారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూర్ మండల కేంద్రంలోని జడ్పీఎస్ఎస్ పాఠశాలలో 1989-1990 ఎస్ ఎస్ సి బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు 35 సంవత్సరాల క్రితం నాటి తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. నాడు విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించి మేమెంటోలు ప్రధానం చేశారు. అనంతరం ఆటపాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# పూర్తయిన అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలి

## మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్



హుస్నాబాద్, మేజర్ న్యూస్ : హుస్నాబాద్ నియోజకవర్గంలోని మండలాల్లో ఎంపిటిసి, జడ్పీటీసీ సభ్యుల పదవీ కాలం జులై 4 తో ముగుస్తున్నందున ఇప్పటివరకు పూర్తయిన పనులను వెంటనే ప్రారంభించాలని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ కోరారు. ఆదివారం అయన మీడియాతో మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వివిధ అభివృద్ధి పనులు మంజూరు కాగా అవి పూర్తి అయ్యాయని తెలిపారు. పూర్తయిన పనులను హుస్నాబాద్ శాసనసభ్యులు, రాష్ట్ర రవాణా, బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే ప్రారంభించి ప్రజా ప్రయోజనార్థం ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.

# ఎంపీపీ రవీందర్ గౌడ్ సన్మానించిన బొల్లారం మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండల ఎం.పీ.పీ రవీందర్ గౌడ్ పదవీకాలం ముగియనున్న నేపథ్యంలో ఏర్పాటుచేసిన అభినందన సభలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, బొల్లారం మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐదు సంవత్సరాల పదవీకాలం ముగియనున్న సందర్భంగా ఎం.పీ.పీ రవీందర్ గౌడ్ గారితో పాటు జిన్నారం జడ్పిటిసి, జడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్ గారికి పుష్పగుచ్చం అందజేసి ఘనంగా సన్మానించారు. మండల అభివృద్ధిలో కీలక సేవలను అందించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పి.లక్ష్మారెడ్డి , ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# ఏఆర్ కానిస్టేబుల్‌కు అభినందనలు



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : పుట్టినరోజు సందర్భంగా వేముల భాస్కర్ ఏఆర్ కానిస్టేబుల్ సిద్దిపేట బాలసదనంలో ఉన్న అనాథ పిల్లలకు టెన్త్ క్లాస్ మరియు ఇంటర్మీడియట్ బుక్స్ నోట్ బుక్స్ ఉచితంగా ఆదివారం రోజున అందజేసి మానవత్వాన్ని చాటారు. తనే సొంతంగా వడ్డించి వారితో కలిసి భోజనాలు చేశారు. బాలసదనములో ఉన్న అనాథ పిల్లలు ఆనందం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బాలసదనం నిర్వాహకులు కానిస్టేబుల్ భాస్కర్ ను అభినందించారు.

# తెలంగాణా చాప్టర్ ఆఫ్ ఇండియన్ అకాడమీ ఆఫ్ ప్యాలటివ్ కేర్ ప్రారంభం



సోమాజిగూడ/మేజర్ న్యూస్: మరణానికి చేరువగా ఉన్న క్యాన్సర్ రోగులకు ప్రశాంతమైన, గౌరవనీయమైన జీవనాన్ని అందించడానికి దోహదపడేది ప్యాలటివ్ కేర్ వైద్య విభాగం. స్వాంతనతో కూడిన మరణాన్ని పొందే హక్కు ప్రతి రోగికి ఉంటుందన్న నినాదంతో ఈ ప్యాలటివ్ కేర్ వైద్య విభాగానికి చెందిన వైద్య నిపుణులు పని చేస్తుంటారు. ఇలాంటి సేవలు అందిస్తున్న తెలంగాణాలోని వైద్య నిపుణులందరూ ఏకమై ఇండియన్ అకాడమీ ఆఫ్ ప్యాలటివ్ కేర్ యొక్క తెలంగాణా చాప్టర్ ను ప్రారంభించారు .హైదరాబాదులోని రెడిసన్ బ్లూ హోటల్ లో జరిగిన ఒక కార్యక్రమంలో ప్యాలటివ్ వైద్య విభాగంలో తీవ్రంగా కృషి చేస్తున్న స్పర్ష్ హోస్పైస్, బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ మరియు రీసెర్చి ఇన్స్టిట్యూట్ మరియు యం యమ్ జె క్యాన్సర్ హాస్పిటల్ లు కలసి పెయిన్ రిలీఫ్ మరియు ప్యాలటివ్ కేర్ సొసైటీ తో సంయుక్తంగా ఇండియన్ అకాడమీ ఆఫ్ ప్యాలటివ్ కేర్ తెలంగాణా చాప్టర్ ను ఏర్పాటు చేశారు. చాప్టర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డా. కె కృష్ణయ్య, , ్రా శ్రీనివాసులు, డైరెక్టర్, యం యన్ జె ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆంకాలజీ మరియు రీజనల్ క్యాన్సర్ సెంటర్, హైదరాబాదు మరియు డా. బి వి మంజుల, సెక్రటరీ, పెయిన్ రిలీఫ్ మరియు ప్యాలటివ్ కేర్ సొసైటీ, హైదరాబాదు డా. యం సుబ్రహమణ్యం, దీర్ఘకాలిక ట్రస్టీ, స్పర్ష్ హోస్పైస్ డా. శ్రీకళ నంబియార్, సంయుక్త కార్యదర్శి, పెయిన్ రిలీఫ్ మరియు ప్యాలటివ్ కేర్ సొసైటీ, హైదరాబాదు వారు పాల్గొన్నారు. వీరితో పాటూ డా. తేజ్ లోహిత్ రెడ్డి, , ఎక్జిక్యూటివ్ డైరెక్టర్, ఫుట్ వేర్ డిజైన్ డెవలెప్మెంట్ ఇన్సిస్టిట్యూట్, మినిస్ట్రీ ఆఫ్ కామర్స్ వారు విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ముందుగా డా. తేజ్ లోహిత్ రెడ్డి, , ఎక్జిక్యూటివ్ డైరెక్టర్, ఫుట్ వేర్ డిజైన్ డెవలెప్మెంట్ ఇన్సిస్టిట్యూట్, మినిస్ట్రీ ఆఫ్ కామర్స్ వారు తెలంగాణా చాప్టర్ ఆఫ్ ఇండియన్ అకాడమీ ఆప్ ప్యాలటివ్ కేర్ లోగో ను ఆవిష్కరించారు. తర్వాత డా. ప్రణీత్ సువ్వారి, కన్సల్టెంట్ ఇన్చార్జి, పెయిన్ మరియు ప్యాలటివ్ కేర్ విభాగం, మరియు సెంట్రల్ కౌన్సిల్ మెంబర్, సౌత్ జోన్, ఇండియన్ అకాడమీ ఆఫ్ ప్యాలటివ్ కేర్ వారు అకాడమీ ముఖ్య ఉద్దేశ్యాలు, లక్ష్యాలు, భవిష్యత్తు కార్యాచరణ ను సభికులకు వివరించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు ప్రసంగిస్తూ ప్యాలటివ్ కేర్ వైద్య సేవలు ఎంత ప్రాముఖ్యత కలిగినవో తెలంగాణా ప్రజలు మరియు వైద్యులకు తెలియజేయడమే ప్రధాన ఉద్దేశ్యంతో తెలంగాణా చాప్టర్ ను ప్రారంభించామని వివరించారు. అంతే గాకుండా మరణానికి చేరువగా ఉన్న రోగులకు అవసరమైన మందులను ఎటువంటి ఆటంకం లేకుండా అందించగలగడమే కాకుండా వాటిని తక్కువ ధరలలోనే అందించగలగడం చాప్టర్ లక్ష్యాలని తెలిపారు. ముఖ్యంగా జిల్లాలలో ఉంటే ఇలాంటి రోగులకు ప్రభుత్వ సహకారంతో సేవలు అందేలా చూడాలని కూడా చాప్టర్ కృషి చేస్తుందని ప్రకటించారు.కార్యక్రమంలో చివరగా శ్రీమతి భార్గవి మరియు శ్రీమతి రాజీవ్ లు తమ తమ కుటుంభ సభ్యులకు ప్యాలటివ్ కేర్ చికిత్స పొందడంలో ఎదురైన అనుభవాలను అందరికీ వివరించారు. తమ కుటుంభ సభ్యులు చివరి దశలో ఎదుర్కొన్న ఇబ్బందులు దగ్గరి నుండి పరిశీలించిన తమకు ప్యాలటివ్ కేర్ వైద్యం యొక్క ప్రాముఖ్యత అర్థమైందని అయితే ఈ సేవలు మరింత విస్తృాఎతంగా అందించగలగాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

# మొబైల్ టీమ్ డి.సి.టి.ఓ. జగన్‌మోహన్‌పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి : డిసిటిఓ సదాలక్ష్మి డిమాండ్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: వాణిజ్య పన్నుల శాఖ చార్మినార్ డివిజన్ మొబైల్ టీమ్ డి.సి.టి.ఓ. జగన్‌మోహన్‌పై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని బేగంబజార్ సర్కిల్ డి.సి.టి.ఓ.సదాలక్ష్మి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆమె రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డికి,రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారికి,వాణిజ్య పన్నుల శాఖ కమీషనర్ టి.కె.శ్రీదేవికి, ప్రత్యేకంగా జగన్‌మోహన్‌మీద శాఖపరమైన చర్యలు తీసుకోవాలని లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈనెల 19వ తేదిన గోషామహల్ రవి పెట్రోల్ బంద్‌వద్ద వాహనాలను తనిఖీలు తాను తనిఖీ చేస్తుండగా చార్మినార్ డివిజన్ మొబైల్ టీమ్ డి.సి.టి.ఓ. జగన్‌మోహన్ అక్కడికివచ్చి వాహనాల తనిఖీలు ఏందుకు చేస్తున్నావంటూ తనపై పలు విధాల దురుసుగా ప్రవర్తించారని ఆమె తన ఫిర్యాదులో పేర్కొన్నారు. మధ్యాహ్నం ఒంటి గంటలకు గోషామహల్ రవి పెట్రోల్ పంప్ వద్దకు వచ్చిన జగన్‌మోహన్ తాను వాహనాలను తనిఖీ చేస్తుంటే అడ్డుకుని,గుట్కా వాహనాలు,పాన్ మసాల వాహనాలుట్రాన్స్‌పోర్ట్ వాహనాలను తనిఖీలు చేయవద్దంటూ,తనపై అమర్యాదగా ప్రవర్తించాడని ఆమె తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయంపై షాహినాయత్‌గంజ్ పోలీసులను అదే రోజు సాయంత్రం సంఘటన స్థలానికి జగన్‌మోహన్ పిలిపిస్తే, స్థానిక పోలీసులుకూడ జగన్‌మోహన్ పనితీరుపట్ల అసంతృప్తిని వ్యక్తంచేయడమేగాక, జగన్‌మోహన్ పద్ధతి ఏమి బాగాలేదన్నట్లు ఆమె పేర్కొన్నారు. ఓ డి.సి.టి.ఓ. అధికారిణి విధులు నిర్వహిస్తుంటే,ఏందుకు అడ్డుకుంటున్నారని స్వయంగా స్థానిక పోలీసులే ఆయనను ప్రశ్నించడం జరిగిందని,అప్పుడు గత్యంతరంలేక అక్కడినుంచి జగన్‌మోహన్ వెళ్ళిపోయినట్లు ఆమె తెలిపారు.తాను చార్మినార్ డివిజన్ జాయింట్ కమీషనర్ రాజ్‌కుమార్ జారీచేసిన ఆదేశాల మేరకే తాను వాహనాలను తనిఖీలు చేయడం జరిగిందని,ఈ ప్రాంతంలో వాహనాలను తనిఖీ చేయకుంటే,తనకు రూ.30నుంచి 50వేల వరకు నెలకు మామూళ్లు ఇస్తానని జగన్‌మోహన్ ఆశకూడ చూయించాడని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. తాను న్యాయపరంగా విధులు నిర్వహిస్తుంటే,తనపై ధౌర్జన్యానికి పాల్పడిన జగన్‌మోహన్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె తన ఫిర్యాదులో రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

# విద్యుత్ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పే కుట్ర మానుకోవాలి

## జల్ పల్లి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హమేద్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 30):తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పే కుట్ర మానుకోవాలని జల్ పల్లి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హమేద్ అన్నారు. ఒక్క ఓల్డ్ సిటీలో పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుంటున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పినప్పటికీ ఇది రాష్ట్ర మంతట కూడా ప్రైవేట్ వ్యక్తుల చేతికి విద్యుత్ సంస్థలను అప్పజెప్పడానికి తొలి అడుగని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ప్రైవేట్ ఫైనాన్స్ గానీ మరీ ఇతర ప్రైవేట్ కంపెనీలకు గాని బాకీ పడితే ఏరకంగా దౌర్జన్యాలు చేసి వసూలు చేస్తున్నారో ఇండ్ల మీద పడి బెదిరించి వారి వస్తువులను గుంజుకున్నా సంఘటనలు కూడా మనం చూస్తున్నామన్నారు. ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్తు వినియోగదారులకు కూడా ఇదే పరిస్థితి రాబోతున్నది ఈ ప్రభుత్వం ఒక రకంగా విద్యుత్ పై ఇస్తున్న సబ్సిడీని వదిలించుకోవడానికి చేస్తున్న ప్రయత్నం లక్షల కోట్ల రూపాయల ప్రజల ఆస్తిని ప్రైవేటు కంపెనీలకు అప్పజెప్పడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు ద్రోహం చేస్తున్నదన్నారు.ఓల్డ్ సిటీలో 45 శాతం మాత్రమే విద్యుత్ బిల్లులు వసూలు అవుతున్నాయి. అందుకే ప్రైవేటు కంపెనీలకు విద్యుత్ బిల్లులు వసూలు చేసే బాధ్యత అప్పగిస్తున్నామని చెప్తున్నా మాటలు పూర్తిగా అవాస్తవమని, గత పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఓల్డ్ సిటీ తో సహా తెలంగాణ రాష్ట్రంలో 98% బిల్లులు వసూలు అయినవని,45 శాతం బిల్లులు వసూలు చేయడం అనేది ఎక్కడ కూడా జరగలేదన్నారు.ఈ రాష్ట్రంలో విద్యుత్ వినియోగదారులందరూ కూడా గత పది సంవత్సరాలలో సమయానికి విద్యుత్తు బిల్లులు చెల్లించినారు. కొన్ని సర్కిల్లో నాలుగు,ఐదు శాతం తక్కువ వసూలు కావచ్చు కానీ 65% కరెంటు బిల్లులు వసూలు కావడం లేదనేది పూర్తిగా అవాస్తవమన్నారు. ఇది ఓల్డ్ సిటీ ప్రజలను అవమానించడమేనని,ఓల్డ్ సిటీలో ప్రజలు కరెంటు బిల్లులు కట్టడం లేదని ప్రైవేటు కంపెనీలకు అప్పజెప్పున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పడం పరోక్షంగా ఓల్డ్ సిటీ ప్రజలను విద్యుత్ దొంగలుగా భావించడమే అవుతుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం కరెంటు బిల్లులు వసూలు చేసే బాధ్యత ప్రైవేటు కంపెనీలకు అప్పజెప్పితే ప్రజలు తీవ్రమైన కష్టాలను ఎదుర్కోవాల్సిన పరిస్థితులు వస్తాయాన్నారు. దీన్ని తెలంగాణ ప్రజలు ఏకపక్షంగా తిరస్కరించాలి. బిఆర్ఎస్ పార్టీ తరపున మేము దీన్ని అంగీకరించబోమని జల్ పల్లి మున్సిపల్ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హమేద్ తెలియజేశారు.

# స్వచ్ఛతకు స్వచ్ఛందంగా కదిలిన ప్రజలు

– బీజేఎంసీలో పరశుభ్రతకు నడుం బిగించిన పలు కాలనీలవాసులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (జూన్ 30) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని పలు కాలనీవాసులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి బైరాగిగూడ నుంచి నార్సింగికి వెళ్లే రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెదారాలను తొలగించారు. ఈ రోడ్డు మార్గంలో విపరీతమైన చెత్త చెదారాలతో నిండిపోయి వికారంగా ఉండేది. ఈ రోడ్డు మార్గాన్ని శుభ్రపరచడానికి సోషల్ మీడియాలో కాలనీవాసులు పిలుపునివ్వడంతో ఆదివారం బైరాగిగూడ, గంధంగూడ పరిసర కాలనీవాసులు చెత్తా చెదారాలను ఏరివేయడానికి ఒక ఉద్యమంలా భారీ సంఖ్యలో పాల్గొని శుభ్రం చేశారు. అలా అందరూ కలిసి రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెత్తాచెదారాలను తొలగించడంతో వారిని పలువురు ప్రశంసించారు.

# సిపిఎం పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలి

- పార్టీ కార్యకర్తలు , నాయకులు సమిష్టిగా పని చేయాలి
- శిక్షణ శిబిరంలో.. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాన్ వెస్లీ



యాచారం మేజర్ న్యూస్ ( జూన్ 30): యాచారం మండల పరిధిలో తమ్మలోని గూడ, సమీపంలో సత్యనారాయణ ఫంక్షన్ హాల్ లో సిపిఎం పార్టీ మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతుల కార్యక్రమాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాన్ వెస్లీ, సిపిఎం నాయకులు రాములు, సిపిఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ... యాచారం మండలంలో సిపిఎం పార్టీని పూర్వ వైభవం తీసుకురావాలని కోరారు. నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పని చేయాలని సూచించారు, నిత్యం ప్రజలలో ఉండి, ప్రజా సమస్యల పైన దృష్టి సారించాలని సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలలో కమ్యూనిస్టులు నిరంతరం లేకపోవడమే ప్రజలలో ఆదరణ కరువైందని పార్టీ సభ్యులు నాయకులు ఆత్మ విమర్శ చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి మధుసూదన్ రెడ్డి, సిపిఎం మండల కార్యదర్శులు ఆలంపల్లి నరసింహ, సిహెచ్ జంగయ్య, జిల్లా కమిటీ సభ్యులు బి సామిల్, పి అంజయ్య, యాచారం మండల కమిటీ సభ్యులు పి బ్రహ్మయ్య ఆలంపల్లి జంగయ్య, చందు నాయక్, కావలి జగన్ ,ఏ మల్లేష్, ఫిరాటీ వెంకటయ్య ,ఎంజే వినోద్ , మాజీ వైస్ ఎంపీపీ శ్రీమన్నారాయణ, తావు నాయక్ ,ఉడుతల జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో యువ - రైతుకు తీవ్ర గాయాలు



కేశంపేట్, మేజర్ న్యూస్ (జూన్ 29):వ్యవసాయ పొలంలో ట్రాన్స్ ఫార్మర్ సరి చేస్తుండగా ఒకసారిగా విద్యుత్ షాక్ తగలడంతో తీవ్ర గాయాలైన సంఘటన శనివారం మధ్యాహ్నం మండల పరిధిలోని బొదునంపల్లి గ్రామ శివారులో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన క్యామ సాయి కుమార్ (24) వ్యవసాయ పొలంలో ఉన్న ట్రాన్స్ ఫార్మర్ గత రెండు రోజుల నుండి విద్యుత్తు రావడం లేదని చౌల్లపల్లి ఫీడర్ పరిధిలో సాయంత్రం వరకు చెట్లు కొడుతున్నరానీ తెలుసుకొని ట్రాన్స్ ఫార్మర్ సరి చేస్తుండగా ఒక్కసారిగా విద్యుత్తు వచ్చిందని ప్రత్యక్ష సాక్షులు చెప్తున్నారు. బాధితుడు ప్రాణాపాయ స్థితిలో ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు.

# ఎంపీ రఘునందన్ రావు చేతుల మీదుగా 'న్యూ క్రిమినల్ మేజర్ యాక్ట్స్' పుస్తకం విడుదల

## - జూలై 1 నుంచి అమలులోకి




హైదరాబాద్, మేజర్ న్యూస్ : అడ్వకేట్ ఏపీ సురేష్ రచించిన 'న్యూ క్రిమినల్ మేజర్ యాక్ట్స్' పుస్తకాన్ని సీనియర్ న్యాయవాది, లోక్‌సభ సభ్యులు రఘునందన్ రావు, తెలంగాణ బార్ కౌన్సిల్ చైర్మన్ ఏ నర్సింహా రెడ్డి విడుదల చేశారు. ఈ పుస్తకాన్ని గోగియా లా ఏజెన్సీ ప్రచురించింది. హైదరాబాద్‌లో ఫోరమ్ ఫర్ నేషనలిస్ట్ థింకర్స్ ఆధ్వర్యంలో కొత్త నేర చట్టాలపై నిర్వహించిన వర్క్‌షాప్‌లో ఈ పుస్తకాన్ని రిలీజ్ చేశారు. కొత్త క్రిమినల్ చట్టాలు భారతీయ న్యాయ సంహిత, భారతీయ సాక్షియ అధినియం, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత ఉన్నాయి. ఈ చట్టాలు జూలై 1, 2024 నుంచి అమల్లోకి వస్తున్నాయి. ఈ పుస్తకం కొత్త చట్టాల సమగ్ర విశ్లేషణను అందిస్తుంది. పాత క్రిమినల్ చట్టాలతో పోల్చుతూ ఈ విశ్లేషణ ఉంది. ఇది ప్రతి నిబంధనపై, సంక్షిప్త వివరణాత్మక వ్యాఖ్యలతో పాటు కొత్త చట్టాల ద్వారా ప్రవేశపెట్టబడిన మార్పులను తెలియజేస్తుంది. ఈ సందర్భంగా ముఖ్య అతిథి రఘునందన్ రావు మాట్లాడుతూ ఈ కొత్త పుస్తకాన్ని సకాలంలో విడుదల చేసినందుకు భరత్ గోగియా, ఏపీ సురేష్ లను అభినందించారు. ఈ పుస్తకం న్యాయవాదులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. అభ్యాసానికి అవసరమైన విలువైన సమాచారాన్ని, జ్ఞానాన్ని అందజేస్తుందని తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నాం : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

దుందిగల్ మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు అన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు శంభీపూర్ కార్యాలయంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఎమ్మెల్సీ సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్టు తెలిపారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు..



# ఎస్ఐపి ప్రాడిజీ 24 ఆదివారం నిర్వహించబడింది

## తెలంగాణ వ్యాప్తంగా 6 నుండి 12 సంవత్సరాల వయస్సు గల 2100 మంది పిల్లలు పోటీ






హైదరాబాద్,మేజర్ న్యూస్ :SIP రీజినల్ ప్రాడిజీ 2024 (మానసిక గణిత విశ్లేషణ) తెలంగాణ పోటీ ఆదివారం శంషాబాద్‌లోని క్లాసిక్ కన్వెన్షన్ త్రీలో జరిగింది. తెలంగాణ వ్యాప్తంగా 60 కేంద్రాల నుంచి 6 నుంచి 12 సంవత్సరాల వయస్సు గల 2100 మంది విద్యార్థులు ప్రత్యేక పోటీలో పాల్గొన్నారు. ఇది భారతదేశపు అతిపెద్ద నైపుణ్యాభివృద్ధి సంస్థ, SIP అకాడమీ ద్వారా నిర్వహించబడింది, ఇది 23 రాష్ట్రాలు మరియు భారతదేశంలో 900 కేంద్రాలలో ఉనికిని కలిగి ఉంది మరియు గత 21 సంవత్సరాలలో 10 లక్షల మంది పిల్లలకు శిక్షణనిచ్చింది మరియు ఇది ప్రపంచవ్యాప్తంగా 12 దేశాలలో ప్రపంచ ఉనికిని కలిగి ఉంది.

సిబి శేఖర్ - డైరెక్టర్ - SIP అకాడమీ ఇండియా ప్రై. శ్రీమతి నివేదిత తోట, శివ గంగా గ్రూప్ ఆఫ్ స్కూల్స్ MD పాంచాలి దాస్‌గుప్తా-సాహు, బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్, LB నగర్‌లో ప్రిన్సిపాల్‌బీ ICFAI ఫౌండేషన్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఇన్నోవేషన్ & ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ కౌన్సిల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సాయినాథ్ M, IFHE యొక్క IIC ప్రెసిడెంట్ మరియు IcfaiTech ప్రొఫెసర్, పోటీకి అతిథులుగా హాజరయ్యారు.

ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీమతి నివేదిత తోట విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇక్కడ మానవ కంప్యూటర్లు పని చేస్తున్నాయని అన్నారు. మీరు భవిష్యత్తు. నంబర్లు లేని ప్రపంచం లేదు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ లేదా క్వాంటం కంప్యూటింగ్ ఏదైనా సరికొత్త టెక్నాలజీని తీసుకోండి, అన్నీ మ్యాథ్స్‌తో ప్రారంభమవుతాయి. గణితాన్ని అన్ని శాస్త్రాల రాణిగా పరిగణిస్తారు. నేడు గణితంలో సాంకేతికత మరియు సాంకేతికతలో గణితశాస్త్రం ఉంది. మీరంతా మ్యాథ్స్‌తో స్ట్రాంగ్‌గా స్టార్ట్ చేస్తున్నారు. ఇది ప్రపంచాన్ని ఎదుర్కోవడానికి మీకు చాలా ఆత్మవిశ్వాసాన్ని ఇస్తుంది. మీరందరూ గణితాన్ని ఆస్వాదిస్తున్నట్లున్నారు. మీరు పోటీలో పాల్గొనడం చాలా సరదాగా అనిపించింది. మీరు ఒత్తిడి లేని పోటీని కలిగి ఉన్నారు. జాతీయ విద్యా విధానం కూడా అదే సూచిస్తోంది. మీరే మా భవిష్యత్తు.

గౌరవ అతిథి పాంచాలి దాస్‌గుప్తా-సాహు ప్రశ్నపత్రం బండిల్ రిబ్బన్‌ను విప్పి ఆవిష్కరించారు మీరందరూ కూడికలు, తీసివేతలు, గుణకారాలు చేస్తున్న వేగాన్ని చూసి నేను ఆశ్చర్యపోయాను. భవిష్యత్తులో పోటీని ఎదుర్కొనే ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవడానికి ఈ పోటీ పిల్లలకు ఒక అద్భుతమైన అవకాశం అన్నారు

ప్రాడిజీ అంటే అసాధారణ ప్రతిభ అని సీబీ శేఖర్ అన్నారు. మామూలుగా మన దగ్గర చాలా మంది ప్రాడిజీలు ఉంటారు, కానీ, ఇక్కడ అందరూ ప్రాడిజీలే. ఇది ప్రతిష్టాత్మకమైన పోటీ. పాల్గొనడం ఆత్మవిశ్వాసాన్ని ఇస్తుంది మరియు ఇతరులతో కాకుండా తనతో పోటీ స్ఫూర్తిని పెంపొందిస్తుంది. ఇది ఏకాగ్రతను కూడా అభివృద్ధి చేస్తుంది. ఇది సాధన యొక్క ముఖ్యమైన పాఠాన్ని బోధిస్తుంది. సాధన, అభ్యాసం మరియు సాధన ఎవరినైనా పరిపూర్ణంగా చేస్తాయి. అపజయాలను ఎదుర్కోవడం కూడా నేర్పుతుంది. గెలుపు ఓటములు జీవితంలో భాగం. అదే స్ఫూర్తితో ఓడిపోయి గెలవాలని తల్లిదండ్రులు పిల్లలను ప్రోత్సహించాలి.

తమ విస్తరణ గురించి సిబి శేఖర్ మాట్లాడుతూ రానున్న మూడేళ్లలో 900 కేంద్రాల నుంచి 1500 కేంద్రాలను విస్తరించే ప్రణాళికలు సిప్ అకాడమీ లక్ష్యంగా పెట్టుకుందని చెప్పారు.

పోటీ వ్యవధి 5 నిమిషాలు. పోటీని ప్రారంభించడానికి ముందు, పిల్లలు పిల్లల మెదడు యొక్క సామర్థ్యాన్ని పెంచడానికి బ్రెయిన్ జిమ్ వ్యాయామం చేయించారు నిర్వాహకులు. ఇది మానవ కాలిక్యులేటర్లు చర్య మరియు కాలిక్యులేటర్ల కంటే వేగంగా సంఖ్యలను లెక్కించే ఒక ప్రత్యేకమైన రకమైన పోటీ. పోటీలో విజువలైజేషన్ రౌండ్ ఉంది, ఇక్కడ పిల్లలు అబాకస్ ఉపయోగించకుండా విజువలైజేషన్ మరియు మెంటల్ లెక్కింపు ద్వారా గణితాన్ని చేశారు. ఏకాగ్రత రౌండ్‌తో పోటీ ముగిసింది, ఇక్కడ పిల్లలు 100-డెసిబెల్ సంగీతం నేపథ్యంలో ప్లే చేయబడిన వాతావరణంలో గణితాన్ని చేయాల్సి ఉంటుంది. పిల్లలు కలవరపడకుండా లేదా పరధ్యానంలో పడకుండా పాడటం మరియు నృత్యం చేయడం ద్వారా లెక్కలు చేసారు. చాలా మంది పిల్లలు గణితాన్ని ఆస్వాదించడం మంచి పరిణామం . %వాxూ% అకాడమీ ఈ ఏకాగ్రత రౌండ్‌ని సంగీతంతో ఇటీవలే పరిచయం చేసింది, ఇది పిల్లలతో గొప్ప విజయాన్ని సాధించింది. ప్రపంచ స్థాయి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్న SIP అకాడమీ పిల్లల మానసిక సామర్థ్యంపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతోంది. ఇది రేజర్-పదునైన తెలివితేటలతో చైల్డ్ ప్రాడిజీలను రూపొందించడానికి విస్తృతంగా ప్రసిద్ధి చెందింది. ఇది 5 లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్‌లను కలిగి ఉంది.



కాప్రా,మేజర్ న్యూస్.. రాజ్ భవన్ ముట్టడి పోస్టర్ ను ఈసీఐఎల్ లో ఏఐవైఎఫ్ నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి .సత్య ప్రసాద్ మాట్లాడుతూ జాతీయస్థాయిలో మెడికల్ విద్య కోసం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న (అండర్ గ్రాడ్యుయేషన్) నీట్ పరీక్ష ఆ ఫలితాల్లో హర్యానా రాష్ట్రంలోని ఒక పరీక్ష కేంద్రంలో 8 మందికి 720 మార్కులకు గాను 720 రావడం అనుమానాలకు తావిస్తుందని వారన్నారు తెలంగాణ గవర్నర్ ను కలిసేందుకు యువజన, విద్యార్థి సంఘాల రాష్ట్ర బాధ్యులు రాష్ట్ర గవర్నర్ అపాయింట్మెంట్ కోరిన ఆయన నిరాకరించిన నేపథ్యంలో 1వ తేదీన రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.వై.ఎఫ్ నేతలు గిరిబాబు, శేఖర్, స్వప్న, వెంకట్, శ్రీను, ఆనంద్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ఉస్మానియా ఆసుపత్రిలో తుప్పుపట్టిన అల్మారాలకు మరమ్మతు పనులు చేయించిన ఆసుపత్రి సూపరింటెండెంట్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఉస్మానియా ఆసుపత్రిలో గత చాలా ఏళ్లుగా ఎంతో పటిష్టంగా ఉన్న అల్మారాలు కాస్త తుప్పుపట్టిపోవడంతో,తాత్కలికంగా వాటిని ఆసుపత్రి సిబ్బంది వినియోగంలోకి తీసుకోకుండా ఖాళీ గదుల్లో పడేశారు. వాస్తవానికి ఈ ఆల్మారాలు గతంలో ఎంతో పటిష్టంగా తయారు చేసినవి కావడం,దీనికితోడు ఈ అల్మారాలను తిరిగి వినియోగంలోకి తీసుకునేందుకు ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. బి. నాగేందర్ ప్రత్యేక చొరవ తీసుకుని,గత కొన్ని రోజుల క్రితం నర్సింగ్ హాస్టల్ పాత భవనం కింద సుమారు 15వరకు తుప్పుపట్టిన ఆల్మారాలకు ఆల్మారా కార్ఖానా నిపుణులచే వాటికి మరమ్మతు పనులు చేయించి,తిరిగి వాటికి కొత్త రంగులువేసి,అందంగా ముస్తాబు చేయించారు. దీంతో గతంలో ఖాళీ గదుల్లో పనికి రాకుండ పడిఉన్న తుప్పుపట్టిన ఆల్మారాలకు కాస్త మరమ్మతు పనులు చేయించడంతో, అవి తిరిగి కొత్తగా కనిపిస్తున్నాయి. వీటిని ఆసుపత్రి సిబ్బంది రోగులకు సంబంధించిన మందుల నిల్వ,పేషంట్ల రికార్డులకు సంబంధించి వినియోగంలోకి మరమ్మతులు చేసిన అల్మారాలను వాడుతున్నారు.

## జూలై,2వ తేదిన గోషామహల్ ఏ.సి.పి. ఆఫీస్ ప్రక్కనగల శ్రీ మల్లయ్య పాక్షిమఠ్ ఉజలి మహంకాళి అమ్మవారి విగ్రహా ప్రతిష్ట దినోత్సవం కార్యక్రమం




అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః గోషామహల్ డివిజన్ ఏ.సి.పి. కార్యాలయం ప్రక్కనగల చారిత్రాత్మకమైన శ్రీ మల్లయ్య పాక్షిమఠ్ శ్రీమహంకాళి అమ్మవారి (ఐదుగుళ్లు) విగ్రహ ప్రతిష్ట దినోత్సవ మహోత్సవంను జూలై,2వ తేదిన ఆలయ కమిటీ,ఆరె కటిక (సూర్యవంశీ)సంఘం చందన్‌వాడి,గోషామహల్ కమిటీల సంయుక్త ఆధ్వర్యంలో పెద్ద ఏత్తున నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు శరవేగంగా చేపడుతున్నట్లు అమ్మవారి ఆలయ కమిటీ సదర్ పంచాయత్ కె.ఎం. నర్సింగ్‌రావుజీ చౌదరి,అధ్యక్షులు డి. గోపాల్‌జీ,ప్రధాన కార్యదర్శి కె.గడ్డం రఘుజీ,కోశాధికారి ఎం. సురేష్‌జీలు తెలిపారు. జూలై,2వ తేదిన మంగళవారం తెల్లవారు జామున 5.01 గంటలకు అమ్మవారికి ప్రత్యేకంగా అభిషేకం,గణేష్ పూజా,హవనము,వరుణ పూజ అనంతరం అమ్మవారికి సామూహిక కుంకుమార్చన,హారతి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. సాయంత్రం ఆరున్నర గంటలకు భక్తులందరికి అన్నదాన కార్యక్రమంను నిర్వహిస్తున్నట్లు, అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ వార్షిక వేడుకల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారికి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

# కాటేస్తున్న కాలుష్యం

- పరిశ్రమ వ్యర్థాలతో భూగర్బ జలాలు కలుషితం
- విచ్చలవిడిగా రసాయన వ్యర్ధ జలాలు విడుదల
- కాలుష్యంపై పోరాటానికి సిద్ధమైన కాజీపల్లి గ్రామం
- విషంగా మారుతున్న భూగర్బ జలాలు
- పనికి రాకుండా పోతున్న వ్యవసాయ క్షేత్రాలు
- పిసిబి అధికారులు తనిఖీలు చేసిన ఆగని వైనం
- కాలుష్యంతోనే పోరాటం చేస్తున్న పారిశ్రామిక ప్రజలు



జిన్నారం మేజర్ న్యూస్:పారిశ్రామిక వాడల్లో కొద్దిపాటి వర్షం కురిస్తే చాలు రసాయన వ్యర్థ జలాలు పరిశ్రమ బయట కాలువలలో, చెరువు కుంటలలో,కాలువలలో రసాయన వ్యర్థా జలాలు విడుదల యదేచ్చగా కొనసాగిస్తున్నారు.తమను అడిగే నాధుడే లేరని పరిశ్రమ యాజమాన్యాలు రెచ్చిపోతున్నారు.ఉమ్మడి జిన్నారం,గుమ్మడిదల మండలాలలోని గడ్డపోతారం,కాజీపల్లి,బొల్లారం, బొంతపల్లి, గుమ్మడిదల పారిశ్రామిక వాడల్లో కొన్ని వందల సంఖ్యలో రసాయన పరిశ్రమలు ఉన్నాయి.ఈ పరిశ్రమలు తమ ఇష్టా రీతిన వేస్టేజీ అయినా రసాయన వ్యర్థ జలాలను గుట్టు చప్పుడు కాకుండా చెరువు కుంటలలో, ప్రధాన కాలువలలో, జనావాసాలు బహిరంగ ప్రదేశాల్లోకి విడుదల చేయడం పరిపాటిగా పెట్టుకున్నారు.ఈ క్రమంలో పారిశ్రామిక వాడకు చెందిన ప్రజలు పరిశ్రమలో అవలంబిస్తున్న విధానంపై తీవ్రంగా ధ్వజమెత్తారు.ఈ మేరకు వర్షం ముసుగులో జోరుగా రసాయన వ్యర్థ జలాలను బహిరంగ ప్రదేశాల్లోకి వదులుతుండడంపై పలుమార్లు పిసిబి అధికారులకు స్థానిక అధికారులకు ఫిర్యాదు చేసిన దాఖలాలు కూడా ఉన్నాయి. పరిశ్రమల ఔట్లెట్ల నుంచి వర్షం ముసుగులో ఈ తతంగాన్ని ఎప్పటికప్పుడు కొనసాగిస్తూ వచ్చారు.దీంతో సమీపంలోని గ్రామాల ప్రజలు తీవ్ర అస్వస్థతకు గురై అనారోగ్యం బారిన పడుతున్నారు. కాజిపల్లి పారిశ్రామిక వాడలో స్థానిక ప్రజలు మాకు పరిశ్రమలే వద్దు అంటూ ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నారు అయినా పరిశ్రమలు సాయంత్రం అయిందంటే చాలు విచ్చలవిడిగా వ్యర్థా జలాలను విడుదల చేస్తూ ప్రజల అనారోగ్యానికి కారణం అవుతున్నాయి పరిశ్రమలు ఈ క్రమంలో గత వారం రోజుల క్రితం కురిసిన భారీ వర్షానికి గడ్డపోతారం,కాజిపల్లి పారిశ్రామిక వాడలోని పలు పరిశ్రమలు యదేచ్చగా రసాయన వ్యర్థ జలాలను విడుదల చేయడంపై స్థానికులు తీవ్రంగా ధ్వజమెత్తారు.దీంతో పిసిబి అధికారులకు ఫిర్యాదు చేసిన మరుక్షణమే పిసిబి అధికారి కుమార్ పాటక్ కిందిస్థాయి సిబ్బందితో హుటాహుటిన తనిఖీలు చేపట్టేలా చర్యలు తీసుకున్నారు.పర్యావరణ శాస్త్రవేత్తలు సైతం పర్యటించి శాంపిల్స్ సేకరిస్తున్న కనీస భయభ్రాంతులను లేకుండా ఫ్యాక్టరీ యజమాన్యాలు యదేచ్చగా చెరువులు, కుంటలోకి, బహిరంగ ప్రదేశాల్లోకి రసాయన వ్యర్థా జలాలను విడుదల చేస్తుండడం విశేషం.ఇదే విధంగా సమస్య కొనసాగితే మానవ మనుగాడ భారం అవుతుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బాధ్యులైన పరిశ్రమలపై విచారణ జరిపి తగువిధంగా కఠిన చర్యలు తీసుకోవాలని పిసిబి అధికారులను పారిశ్రామిక వాడ ప్రజలు కోరుతున్నారు.



## పార్లమెంట్ ఎన్నికలు 2024 సంబంధించిన అభ్యర్థులు ఖర్చుల రికార్డుల పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి/ కలెక్టర్ క్రాంతి వల్లూరు



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : గత నెలలో జరిగిన పార్లమెంట్ ఎన్నికలు 2024 లో భాగంగా,జహీరాబాద్ పార్లమెంటు నియోజవర్గం పరిధిలో పోటీల్లో పాల్గొన్న అభ్యర్థుల ఎన్నికల, వ్యయ పరిశీలన కార్యక్రమం ఆదివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేశారు.ఈ పరిశీలన కార్యక్రమంలో అభ్యర్థుల ఎన్నికల ఖర్చుల రికార్డులను జహీరాబాద్ పార్లమెంట్ పరిధి ఎన్నికల వ్యయ పరిశీలకులు మోతిలాల్ షీటే, జిల్లా ఎన్నికల అధికారి క్రాంతి వల్లూరు పరిశీలించారు.ఎన్నికల ఖర్చుల వివరాలు సమర్పించడానికి అభ్యర్థులు, అభ్యర్థుల తరపున ప్రతినిధులు, ఏజెంట్లు హాజరైనారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి / జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ఫలితాలు విలువడిన 30 రోజుల్లో అభ్యర్థులు ఖర్చు చేసిన వివరాలను ఎన్నికల సంఘానికి సమర్పించాలని, ఖర్చులు సమర్పించని అభ్యర్థుల వివరాలు సంఘానికి తెలియజేయడం జరుగుతుందన్నారు.అభ్యర్థుల వ్యయ రికార్డులు, ఎన్నికల షాడో టీంలు నమోదు చేసిన రికార్డు మ్యాచ్ కావాలని, మ్యాచ్ కాకుంటే నోటీసులు జారీ చేస్తామన్నారు.ఎన్నికల ఖర్చులు వివరాలు సమర్పించని అభ్యర్థులను వచ్చే ఎన్నికల్లో డిస్క్వాలిఫైడ్ చేసే అధికారం ఎన్నికల సంఘానికి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఓ బాలసౌరి, వ్యయ పరిశీలన నోడల్ అధికారి అంజయ్య, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## ఇంద్రకరణ్ గ్రామము నుండి శ్రీ వైకుంఠ పురం వరకు పాదయాత్ర



కంది మేజర్ న్యూస్ ; సంగారెడ్డి జిల్లా కంది మండలం ఇంద్రకరణ్ గ్రామంలో బిజెపి 231,234 బూత్ అధ్యక్షులు గోకరి మల్లేశం గౌడ్, నోముల దర్జీ రమేష్ ఆధ్వర్యంలో గ్రామము నుండి శ్రీ వైకుంఠ పురం సంగారెడ్డి వరకు పాదయాత్ర నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి సంగారెడ్డి నియోజకవర్గ కన్వీనర్ మొరంగంటి విష్ణు వర్ధన్ రెడ్డి విచ్చేసి జెండా ఊపి పాదయాత్రను ప్రారంభించారు.ఈ సందర్భంగా నోముల దర్జీ రమేష్ మాట్లాడుతూ కేంద్రం లో మూడవ సారి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏర్పాటు చేయడం,మరియు మెదక్ పార్లమెంటు లో రఘునందన్ రావు విజయం సాధిస్తే గ్రామము నుండి సంగారెడ్డి పట్టణ శివారులో గల శ్రీ వైకుంఠ పురం గోదా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ని పాదయాత్ర ద్వారా వచ్చి దర్శించుకొని మొక్కులు తీర్చుకుంటాము అని అనుకున్నాము.దానిని పురస్కరించుకొని పాదయాత్ర చేయడం జరిగింది.అని వారు తెలిపారు.ఈ కార్యక్రమం లో బిజెపి మండల కార్యదర్శి కే.నరేష్ గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు ఎర్రగోల్ల రఘురామ్,ఎన్.నర్సింగ్ రావు,ఎన్.శ్రీరాములు, ఏ.శ్రీరామ్, జే.సత్యనారాయణ గౌడ్, జి.శివకుమార్ యాదవ్.జి.మహేష్ ,శ్రీనివాస్ మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మా ఆత్మ శాంతించాలంటే తీసుకున్న మా డబ్బులు మా పిల్లలకి ఇవ్వాలి




మద్దూర్/దూల్మిట్ట,మేజర్ న్యూస్ : మా ఆత్మ శాంతించాలంటే మా దగ్గర అరువు తీసుకున్న డబ్బులు మా పిల్లలకు ఇవ్వాలని అప్పుడే మా ఆత్మ శాంతిస్తుందని గ్రామంలో వెలిసిన పోస్టర్లు అందర్నీ ఆలోచించే గ్రామంలో వెలువడ్డాయి. పూర్తి వివరాల్లోకి వెళ్తే మండల కేంద్రానికి చెందిన తాడూరి కరుణాకర్ అతడి భార్య దివ్య లో తమకున్న కొద్ది కాస్త వ్యవసాయ భూమిలో వ్యవసాయం చేసుకుంటూ తమ ఇంటి ముందు చిన్నపాటి కిరాణా షాప్ నిర్వహించుకుంటూ కుటుంబాన్ని పోషించుకునేవారు. వీరికి ఇద్దరు కుమారుడు ఉన్నారు. ఈ క్రమంలో 2020 జూన్ 2వ తేదీన విద్యుత్ షాక్ తో కరుణాకర్ మృతి చెందాడు. నాటినుండి భర్త మరణంతో దివ్య అనారోగ్యానికి గురై 2024 ఏప్రిల్ 2న వృద్ధి చెందింది. దీంతో కరుణాకర్ తల్లిదండ్రులు తాడూరి భారతమ్మ నరసయ్య సోదరుడు స్వామి గ్రామంలో ఫ్లెక్సీలు వేయించారు. తమ కిరాణా షాపులో అరువు తీసుకున్న వారు అదే విధంగా తమ వద్ద తీసుకున్న అప్పులు తమ పిల్లలకు ఇవ్వాలని అప్పుడే తమ ఆత్మకు శాంతి చేకూరుతుందని కరుణాకర్ దివ్యలు విన్నవించిన పోస్టర్లు గ్రామంలో వెలిశాయి. దీంతో ఈ పోస్టర్లను చూసిన గ్రామస్తులు కరుణాకర్ దివ్య ల వద్ద అరువు బాకీలు తీసుకున్న వారు పిల్లలకు ఇచ్చి ఆదుకోవాలని మాట్లాడుకుంటున్నారు.

## రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారిని కలిసిన రాయికోడ్ మండలం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎసయ్య



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారికి ఆదివారం నాడు సంగారెడ్డిలో రాయికోడ్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ మండలంలో నెలకొన్న పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించడం జరిగింది అని తెలిపారు వారికి మంత్రి దామోదర్ రాజనర్సింహ అభివృద్ధికి తన వంతుగా సహకరిస్తానని తెలిపారు ఈయొక్క కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ యేసయ్య డాక్టర్ వెంకటేశం, నాయకులు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు